# పాఠ్య ప్రణాళిక - అమలు విధానం

1. పాఠశాల జీవితం మొత్తాన్ని ఏమంటారు?

జ. పాఠ్యప్రణాళిక

2. పాఠ్య ప్రణాళికను ఆంగ్లంలో ఏమంటారు?

జ. కరికులమ్

3. కరికులమ్ అనే ఆంగ్ల పదానికి మూలమైన లాటిన్ పదం ?

జ. కరీర్

4. కరీర్ అంటే అర్థం?

జ. పందెపు బాట (లేదా) పరిగెత్తే దారి

5. బోధనాభ్యసన కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ఉపాధ్యాయులు తమ గమ్యాలను చేరుకోవడానికి ఉపయోగించే మార్గాన్ని ఏమంటారు?

జ. కరికులమ్

6. కరికులమ్ అంటే పాఠశాలలో నిర్ధారించిన లక్ష్యాలనూ, ఉద్దేశాలనూ, రూపుదిద్దుకునేట్లు చేయడానికి ఓ కళాకారుడిగా ఉపాధ్యాయుడు ఉపయోగించే సాధనం అని నిర్వచించింది ?

జ. కన్నింగ్ హామ్

7. భారతదేశంలో భిన్న భౌగోళిక, సాంస్కృతిక వాతావరణాలకు అనుగుణంగా ఓ జాతీయ విద్యావ్యవస్థకై జాతీయ ప్రణాళిక చట్రాన్ని ప్రతిపాదించింది?

జ. జాతీయ విద్యా కార్యక్రమం(NPE)

8. జాతీయ పాఠ్యప్రణాళిక ప్రకారం సైన్స్ పాఠ్య ప్రణాళిక ఎలా ఉండాలి?

జ. 1) జ్ఞానాన్ని జీవితానికి అనుసంధానం చేయాలి

2) కంఠస్థం చేయకూడదు

3) విద్యార్థి సంపూర్ణ వికాసానికి తోడ్పడేలా పాఠ్యాంశం ఉండాలి

4) పరీక్షలను జీవితంలో సమైక్యం చేయాలి

9. బహిరంగ చర్చల ద్వారా సమిష్టి నిర్ణయాలు చేసే అవకాశాల్ని కల్పించేది?

జ. విమర్శనాత్మక బోధనా వ్యూహం

10. సైన్సు, సామాజిక శాస్త్రాలను కలిపి పరిసరాల విజ్ఞానంగా ఏ తరగతి నుంచి బోధిస్తున్నారు?

జ. 3వ తరగతి నుంచి 5వ తరగతి వరకు

11. ఎవరు శాస్త్రీయ సూత్రాలను పరిచితమైన ప్రయోగాలు, నమూనా నిర్మాణాల ద్వారా నేర్చుకోవాలి?

జ. మాధ్యమిక స్థాయి పిల్లలు

12. నిరంతర నియమిత కాలవ్యవధి మూల్యాంకనాలు ఏ స్థాయి వారి నుంచి ప్రారంభమవ్వాలి?

జ. మాధ్యమిక స్థాయి

13. ఏ స్థాయి వారికి పరికరాలనుపయోగించి కృత్యాలు చేస్తూ, విశ్లేషణల ద్వారా సైన్స్ నేర్పించాలి?

జ. సెకండరీ స్థాయి

14. శాస్త్ర సాంకేతిక అక్షరాస్యతగా వేటిని గుర్తించొచ్చు?

జ. స్థానిక ప్రాధాన్యతగల ప్రాజెక్టుల మీద పనిచేయడం

15. అంశాల విస్తృతినీ పరిమితినీ తెలియజేసేది?

జ. విషయ ప్రణాళిక

16. 6-10 తరగతుల వరకు సైన్స్‌ను ఏ పేరుతో బోధిస్తున్నారు?

జ. సామాన్య శాస్త్రం

17. సామాన్యశాస్త్రం విషయప్రణాళిక 6-10 తరగతులకు స్థాయిని బట్టి ఎన్ని అంశాలతో వివరించారు?

జ. 7 అంశాలు

18. తరగతిలో బోధించాల్సిన విషయం, పరిధి తెలియజేసేది?

జ. విషయ ప్రణాళిక

19. పాఠశాలలో, పాఠశాల వెలపల విద్యార్థులు పొందే అనుభవాల సమగ్రరూపం?

జ. పాఠ్య ప్రణాళిక

20. పాఠ్య ప్రణాళిక అనుభవాల సమగ్రరూపం, సమైక్యత, సహసంబంధం, భిన్నత్వంలో మార్పులకనుగుణంగా ఉండాలని సూచించింది?

జ. సెకండరీ విద్యా కమిషన్ (1952)

21. పాఠ్య ప్రణాళిక పాఠ్య పుస్తకాలనూ, బోధనాభ్యసన సామగ్రిని హెచ్చుస్థాయిలో రూపొందించాలని సూచనలు చేసింది?

జ. కొఠారి కమిషన్(1964-66)

22. పాఠ్య ప్రణాళికలో మార్పులు వచ్చినప్పుడు ఉపాధ్యాయులకు పునఃశ్చరణ తరగతులు నిర్వహించాలని సూచించిన కమీషన్?

జ. కొఠారి కమిషన్

23. ప్రాథమిక దశలో విద్యార్థికి సంబంధించిన సామాజిక, భౌతిక, జీవసంబంధమైన పరిసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించిన కమీషన్?

జ. కొఠారి కమిషన్

24. పరిశీలన ద్వారా జ్ఞానం పొందడం, ఆటపాటల ద్వారా శారీరక దారుఢ్యాన్ని పెంచడం లాంటి అంశాలకు ప్రాధాన్యం ఉండాలని పేర్కొన్నది?

జ. ఈశ్వరీబాయి పటేల్ కమిటీ(1977)

25. స్వయం అభ్యసనంలో నైపుణ్యాలను ఏర్పరిచే విధంగా పాఠ్య ప్రణాళిక ఉండాలన్నది ?

జ. ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ

26. పాఠ్య ప్రణాళికలో జాతీయ సమైక్యతా భావాన్ని పెంపొందించే అంశాలు ఉండాలని సూచించింది?

జ. జాతీయ విద్యా కమిషన్(1986)

27. అన్ని రంగాల్లో సమైక్యత, ఓర్పు, సహకారం అలవర్చేట్లు పాఠ్యాంశాలుండాలని సూచించిన కమిషన్?

జ. ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ

28. శాస్త్రీయ భావనలు, సూత్రాలు, సిద్ధాంతాల పట్ల అవగాహన ఏర్పరచడం పాఠ్యప్రణాళికలో ముఖ్యాంశాలుగా ఉండాలన్నది?

జ. జాతీయ విద్యా విధానం

29. 1,2 తరగతులకు పరిసరాలకు సంబంధించిన అంశాలను ఏ పుస్తకాల్లో పొందుపరిచారు?

జ. భాష, గణిత పుస్తకాల్లో

30. సహజ వనరులతో కూడిన వృక్ష, జంతుజాలాన్ని గురించి అధ్యయనం చేయడం ద్వారా మనం గ్రహించవలసింది?

జ. పరిసరాల గురించి అభ్యసించడం

31. పరిసరాలను, సహజవనరులను పరిరక్షించుకోవాలనే భావన వేటి నుంచి గ్రహించొచ్చు?

జ. పరిసరాల నుంచి అభ్యసనం

32. పరిసరాల ద్వారా అభ్యసనాన్ని సూచించే అంశం?

జ. పరిసరాలను పరిశీలించడం ప్రయోగాలు చేయడం

33. శాంతి కోసం విద్య అనే ప్రాతిపదికపై పాఠ్యాంశాలు రూపొందాయని పేర్కొన్నవారు?

జ. జాతీయ పాఠ్య ప్రణాళిక-2005 (NCF-2005)

34. విద్యాప్రణాళిక విస్తృత పరిధిలో ఉండాలని సూచించింది?

జ. కొఠారి కమిషన్

35. పరిశోధనల ఆధారంగా పాఠ్య ప్రణాళికలో తరుచూ మార్పులుండాలని అన్నదెవరు?

జ. కొఠారి కమిషన్

36. కార్యాచరణ సంబంధాన్ని తెలుసుకోవడానికి అవసరమైన సమాచారాన్ని, వివరాలను అందించేట్లు పాఠ్యప్రణాళిక ఉండాలని పేర్కొన్న కమీషన్?

జ. జాతీయ విద్యా కమిషన్

37. పరిసరాల విజ్ఞానంలో మన శరీరం, ఆరోగ్యం, పరిశుభ్రత, కుటుంబం, గాలి, ఆహారం, మొక్కలు, జంతువులు, భూమి మొదలైన పాఠ్యాంశాలు ఏ విధానంలో రూపొందించారు?

జ. సర్పిలాకార పద్ధతి

38. పరిసరాల విజ్ఞానంలోని పాఠ్యాంశాలను ఒక విద్యాసంవత్సరంలో ఏ నెలలో ఎంత పూర్తి చేయాలనే దాని ప్రకారం తయారు చేసే పథకం?

జ. వార్షిక పథకం

39. వార్షిక పథకాన్ని ఎప్పుడు తయారు చేసుకోవాలి?

జ. విద్యాసంవత్సర ప్రారంభంలో

40. వార్షిక పథకం నమూనాలో పీరియడ్ల సంఖ్యను ఎన్నో సోపానం సూచిస్తుంది?

జ. 4వ సోపానం

41. పరస్పర సంబంధం ఉన్న సుదీర్ఘమైన విషయాన్ని యూనిట్ అన్నవారు?

జ. ప్రెస్టన్

42. దగ్గర సంబంధం గల పాఠ్యాంశాలన్నింటినీ కలిపిన వాటిని ఏమంటారు?

జ. యూనిట్

43. గాలి మన చుట్టూ ఆవరించి ఉందని విద్యార్థులు నిర్ధారిస్తారు. అనే సామర్థ్యాన్ని ఏ పథకంలో రాయలి?

జ. పీరియడ్ పథకం

44. ఓ యూనిట్‌ని బోధించడానికి మార్గదర్శకమైన సవివరమైన, విస్తృతమైన పథకం ?

జ. రిసోర్స్ యూనిట్

45. విషయ నిపుణుల చేత తయారుచేసే యూనిట్?

జ. రిసోర్స్ యూనిట్

46. యూనిట్ పథకంలో ఉండాల్సిన సోపానాలు?

జ. సమీక్ష, లక్ష్యాలు-స్పష్టీకరణలు, విషయ విశ్లేషణ, కృత్యాలు, బోధనాసామగ్రి, మూల్యాంకనం, ఉపయుక్త గ్రంథాలు

47. ఓ యూనిట్ ఎన్ని పీరియడ్లలో బోధించేదిగా ఉండాలి?

జ. 5 – 10 పీరియడ్లు

48. తరగతి గదిలో జరగబోయే బోధనాభ్యసన చర్యలకు ప్రతిరూపం ఏ పథకం?

జ. పీరియడ్ పథకం

49. పీరియడ్ పథకంలోని సోపానాలు ?

జ. 5

50. పీరియడ్ పథకంలోని మొదటి సోపానం ?

జ. సామర్థ్యాలు

51. పీరియడ్ పథకంలోని మూడో సోపానం ?

జ. బోధనాభ్యసన కృత్యాలు

52. ఉపాధ్యాయుడి అభిప్రాయాలు పీరియడ్ పథకంలో ఎన్నో సోపానాన్ని సూచిస్తుంది?

జ. 5వ సోపానం

53. పీరియడ్ పథకంలో విషయాన్ని బోధించడానికి కేటాయించాల్సిన సమయం?

జ. 40 నిమిషాలు

54. పాఠ్య పథకం అమలులో హెర్బార్ట్ ఎన్ని సోపానాలను సూచిస్తుంది?

జ. 6 సోపానాలు

55. ఓ ఉపాధ్యాయుడు ఒకే సమయంలో ఒకటి కంటే ఎక్కువ తరగతుల విద్యార్థులకు బోధించడం?

జ. బహుళ తరగతి బోధన

56. అభ్యసనంలో వెనుకబడిన విద్యార్థుల అభ్యసనానికి బహుళ తరగతి బోధనలో ఎక్కువ ఉపయోగపడేది?

జ. సమవయస్కుల బోధన

57. పాఠశాల పనిదినాలు దృష్టిలో పెట్టుకొని రూపొందించాల్సిన పథకం ?

జ. వార్షిక పథకం

58. పీరియడ్ పథకంలో 4వ సోపానం?

జ. మూల్యాంకనం

59. అన్ని పాఠ్యాంశ విషయాలను వరుస క్రమంలో బోధించడానికి ఉపయోగపడే పథకం?

జ. యూనిట్ పథకం

60. పీరియడ్ పథకాన్ని ఎప్పుడు తయారు చేసుకోవాలి?

జ. ముందు రోజు

61. బోధనాభ్యసన ప్రక్రియలను పరిశీలించేటప్పుడు వేటిని దృష్టిలో ఉంచుకోవాలి?

జ. అభ్యసన సూత్రాలు

62. అభ్యసన సూత్రాల్లో స్థానిక పరిసరాలను వినియోగించుకోవడం అనేది ఎన్నో సోపానం?

జ. 5వ

SAKSHI

63. అభ్యసన సూత్రాల్లో మొదటి సోపానం?

జ. ఉపాధ్యాయ జనిత అభ్యసన ప్రక్రియలు కల్పించడం

64. పాఠ్య ప్రణాళికలో పొందుపరచాల్సిన 10 మౌలిక అంశాల గురించి చర్చించింది?

జ. జాతీయ విద్యా విధానం(1986)

65. ఏదైనా ఓ శీర్షికను చిన్న చిన్న భాగాలుగా విడగొట్టి వాటిని వివిధ తరగతుల్లో అంచెలంచెలుగా అభివృద్ధి చెందే విధానం?

జ. ఏక కేంద్ర పద్ధతి

66. మన విశ్వం అనే పాఠ్యాంశాన్ని ఏ పద్ధతిలో 5 – 8 తరగతుల్లో అమర్చారు?

జ. ఏక కేంద్ర పద్ధతి

67. పాఠ్య ప్రణాళికలో ఓ అంశానికి సంబంధించి అన్ని విషయాలను ఒకే సారి ఒకే తరగతిలోనే చెప్పడం అనేది ఏ పద్ధతిలో జరుగుతుంది?

జ. శీర్షిక పద్ధతి/ అంశాల పద్ధతి

68. హెర్బార్ట్ సోపానాల్లో 3వ సోపానం ?

జ. పోలిక / సంసర్గం

69. ప్రాథమిక స్థాయిలో జ్ఞానేంద్రియాలు అనే పాఠ్యాంశాన్ని ఏ పద్ధతిలో పాఠ్య ప్రణాళికలో పొందుపరిచారు?

జ. ఏక కేంద్ర పద్ధతి

70. పాఠ్య ప్రణాళికలో ఉండే అంశాలు ?

జ. పాఠ్య, సహపాఠ్య, పాఠ్యేతర కార్యక్రమాలు

SAKSHI